క్లుప్తంగా

వైఎస్సార్ బీమాతో ఆర్థిక భరోసా



రూ.లక్ష బీమా అందజేస్తున్న డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి

తాడిమర్రి: వైఎస్సార్ బీమాతో మృతుల కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తోందని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్త, గృహ సారథి జిలాన్ బాషా గత ఏడాది అనారోగ్యంతో మృతి చెందాడు. వైఎస్సార్ బీమా పథకం కింద ప్రభుత్వం మంజూరు చేసిన రూ.లక్ష బీమా నగదును శుక్రవారం మృతుడి భార్య షర్మితాజ్‌కు అందజేశారు. అలాగే గృహసారథులకు వైఎస్సార్‌సీపీ ప్రకటించిన రూ.5 లక్షల బీమా కూడా త్వరగా వచ్చేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సచివాలయాల మండల కన్వీనర్లు అల్లే సాయినాథ్‌రెడ్డి, మల్లప్పగారి మాధవరెడ్డి, కార్యదర్శి రిజ్వానా బేగం, వైఎస్సార్ సీపీ నాయకులు మదమంచి మల్లికార్జున నాయుడు, సిద్దే రామకృష్ణారెడ్డి, సర్పంచ్ వెంకటనారాయణరెడ్డి పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే మండలాభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ ఆదినారాయణ

ముదిగుబ్బ: అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఎంపీపీ ఆదినారాయణ సూచించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తొలుత గ్రామాల వారీగా నెలకొన్న సమస్యలపై అధికారులతో ఆరా తీశారు. ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా గ్రామాలలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మండల స్థాయి అధికారులు ఆయా శాఖలకు సంబంధించి ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కవిరాజు, వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి, కన్వీనర్ సీవి నారాయణరెడ్డి, బీసీ కమిషన్ డైరెక్టర్ రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి పాటుపడాలి



మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసులు

ధర్మవరం అర్బన్: పాత్రికేయులు సమాజాభివృద్ధికి పాటుపడాలి ఆర్డీఓ రమేష్‌రెడ్డి, డీఎస్పీ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, వన్‌టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం, టూటౌన్ సీఐ అశోక్‌కుమార్ సూచించారు. ధర్మవరం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాత్రికేయులు సమాజంలో జరిగే ప్రతి విషయాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి చైతన్యవంతులను చేస్తున్నారన్నారు. అనంతరం ధర్మవరం ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ గౌరవాధ్యక్షుడు కొత్త విజయభాస్కర్‌రెడ్డి, అధ్యక్షుడు జానపాటి మోహన్, ప్రధాన కార్యదర్శి కొసిన మురళీగౌడ్, కోశాధికారి పతకమూరి నాగభూషణం, లీగల్ అడ్వైజర్ శ్రీశైలం భాస్కర్‌గౌడ్, ఉపాధ్యక్షులు, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. యోగా అసోసియేషన్ సభ్యులు పూలమాలలు, శాలువాలతో కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ నజీర్, అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

కుష్టుపై అవగాహన కల్పించాలి



కుష్టు సర్వే వివరాలు తెలుసుకుంటున్న రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ దేవసాగర్

బత్తలపల్లి: కుష్టుపై ఎలాంటి అపోహలకు తావులేకుండా అవగాహన కల్పించాలని లెప్రసీ, అంధత్వ నివారణ రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ డాక్టర్ దేవసాగర్ వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు. గత నెల 27వ తేదీ నుంచి ఈ నెల 12వ తేదీ వరకూ జరుగుతున్న లెప్రసీ వ్యాధి నిర్ధారణ సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనుమానిత కేసుల వివరాలు, వాటి నిర్ధారణను పరిశీలించారు. ప్రస్తుతం మండలంలో చికిత్స పొందుతున్న మూడు కేసుల వివరాలు తెలుసుకున్నారు. లెప్రసీ(కుష్టు) వ్యాధిని సకాలంలో గుర్తించి చికిత్స అందివ్వడం ద్వారా అంగవైకల్యం బారిన పడకుండా కాపాడగలమన్నారు. జిల్లా కుష్టు నియంత్రణ అధికారి డాక్టర్ తిప్పయ్య, వైద్యాధికారులు గంగిరెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు.

చంద్రబాబు కుట్రలు తిప్పికొట్టండి

- వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించాలి
- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త శాంత



ధర్మవరం మండలం పోతుకుంటలో పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త శాంత

ధర్మవరం రూరల్: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, మారిన పేద ప్రజల జీవన శైలిని చూసి చంద్రబాబు అండ్ కో జగనన్న ప్రభుత్వంపై నిత్యం ఏదో రకంగా బురదజల్లుతున్నారు. చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టి సంక్షేమ ప్రదాత జగనన్నకు మరో అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని పోతుకుంట, బీసీ కాలనీ, ఇందిరమ్మ కాలనీల్లో హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త శాంతతో కలిసి పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాల లబ్ధిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన వెంటనే సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ఏర్పాటు చేసి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. అర్హతే ప్రామాణికంగా పథకాలను అందించిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు జగనన్న ప్రభుత్వంలోనే ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలోపేతం అయ్యారన్నారు. గత చంద్రబాబు హయాంలో నీరు చెట్టు పేరుతో ప్రభుత్వ ధనాన్ని దోచుకుతిన్నారన్నారు. అదే విధంగా జన్మభూమి కమిటీ సభ్యులు అర్హత వున్న వారిని కాదని కేవలం టీడీపీ కార్యకర్తలు, సానుభూతి పరులకు సంక్షేమ పథకాలను అందించి పేదలకు అన్యాయం చేశారని మండిపడ్డారు.

రూ.7.74 కోట్లతో అభివృద్ధి పనులు

పోతుకుంట పంచాయతీలో రూ.7.74 కోట్లతో పూర్తయిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి స్థానిక సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి రూ.3.3 కోట్లు, కాంపౌండ్ వాల్ నిర్మాణానికి రూ.53 లక్షలు, సచివాలయ నిర్మాణానికి రూ.43.60 లక్షలు, వైఎస్సార్ రైతు భరోసా కేంద్రం నిర్మాణానికి రూ.23.94 లక్షలు, వైఎస్సార్ ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి రూ.20.80 లక్షలు, మన బడి నాడు–నేడు ఫేజ్–1, ఫేజ్–2కు రూ.90 లక్షలు, జలజీవన్ మిషన్ పథకం ద్వారా నీటి సరఫరాకు రూ.26.50 లక్షలు, ఎన్‌పీఐ గ్రాంట్ ద్వారా కొత్త లేఅవుట్‌లో తాగునీటికి రూ.31 లక్షలు, డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు రూ.16.50 లక్షలు, జిల్లా పరిషత్ నిధులు రూ.19 లక్షలతో డ్రైన్స్ నిర్మాణం, తాగునీటి బోర్ల మరమ్మత్తులు, కొత్త బోర్లు ఏర్పాటుకు రూ.60 లక్షలు, కల్వర్టు నిర్మాణానికి రూ.4.20 లక్షలతో అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కామిరెడ్డిపల్లి సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ దంపతులు అంగజాల నాగవేణి, అంగజాల రాజు, వైస్ ఎంపీపీలు ప్రతాప్‌రెడ్డి, పాటిల్ చెన్నకృష్ణారెడ్డి, ఎంపీటీసీ కళ్యాణి, మండల కన్వీనర్ సులక రామయ్య, మండల ఇన్‌చార్జ్ చిగిచెర్ల శ్రీనివాసరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, హనుమంతరెడ్డి, కృష్ణారెడ్డి, సర్పంచులు రేగాటిపల్లి సురేష్‌రెడ్డి, నాగానందరెడ్డి, సత్యమయ్య, నాయకులు గొట్లూరు సంగాలప్ప, పిట్టా నరసింహులు, గంగాధర్, బడన్నపల్లి సురేంద్రరెడ్డి, కనంపల్లి భాస్కర్‌రెడ్డి, కొండా, వెంకటేష్, ప్రభాకర్, జయరాం, సురేంద్రరెడ్డి, మణి, పైటే లక్ష్మీనారాయణ, కాలనీ నారపరెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి, పోతిరెడ్డి, వెంకట్రామిరెడ్డి, కత్తేకొట్టాల కృష్ణ, చెలిమి రామయ్య, సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు.

కదిరి నియోజకవర్గంలో ఓటర్లు 2,50,737



మాట్లాడుతున్న ఆర్డీఓ సన్నీవంశీకృష్ణ

కదిరి అర్బన్: నియోజకవర్గ వ్యాప్తంగా ఈనెల 12న నాటికి 2,50,737 మంది ఓటర్లు ఉన్నట్లు ఆర్డీఓ సన్నీ వంశీక్రిష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఓటరు నమోదు కార్యక్రమంపై తహసీల్దార్లు, విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురుషులు 1,23,726, మహిళలు 1,27,004, థర్డ్‌జండర్ 7 ఓట్లు ఉన్నాయని చెప్పారు. 2019 నుంచి 2024లో 10,867 ఓట్లు పెరిగాయన్నారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు, తహశీల్దార్ సునీత, డిప్యూటీ తహశీల్దార్ ముకుంద తహసీల్దార్లు పాల్గొన్నారు.

నగదు రివార్డులు

కదిరి అర్బన్: స్థానిక ఆర్టీసీ డిపోలో ఉత్తమ ఆదాయం తీసుకువచ్చిన సిబ్బందికి శుక్రవారం డీఎం మైనుద్దీన్ నగదు రివార్డులు అందజేశారు. కండక్టర్ చంద్రహాసకు రూ.500, రామాంజులుకు రూ.400, రామకృష్ణకు రూ.300, ఆర్.ఎస్ రెడ్డికి రూ.100, రామకృష్ణకు రూ.500, శ్రీరామ్‌నాయక్‌కు రూ.300 అందజేశారు. అసిస్టెంట్ మేనేజర్ హరిత ఎస్‌వీ రమణ, బైరిసెట్టి పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి ఆదరించండి

- ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి



నాయకులతో కలిసి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ సిద్దారెడ్డి

ఎన్‌పీకుంట: రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని ప్రజలు ఆదరించాలని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ సిద్దారెడ్డి కోరారు. శుక్రవారం మండల పరిధిలోని బందారుచెట్లపల్లి (ఎగువపల్లి) గ్రామానికి నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్‌పీకుంట–కదిరి ప్రధాన రహదారి నుంచి బందారుచెట్లపల్లి (ఎగువపల్లి) వరకూ రూ.30 లక్షల ఉపాధిహామీ నిధులతో సీసీ రోడ్డు నిర్మించామన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా దశాబ్దాల తరబడి రహదారి సౌకర్యం లేని సుమారు 140 గ్రామాలకు పైగా రహదారి సౌకర్యం కల్పించిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఈటె రాము, ఎంపీటీసీ సభ్యుడు తిమ్మారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణరెడ్డి, వాటర్‌షెడ్ చైర్మెన్లు బయారెడ్డి, ఓబుళరెడ్డి, మాజీమార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవయ్య, నాయకులు శ్రీరాములు, వెంకటరామిరెడ్డి, గోవిందునాయక్, కలాం, రామసుబ్బారెడ్డి, భాస్కర్‌రెడ్డి, కేశవ, రామకృష్ణారెడ్డి, వాసుదేవరెడ్డి, ఎంపీడీఓ ఆదినారాయణ, హరిప్రసాద్‌రెడ్డి, సిద్దారెడ్డి, యూత్‌కన్వీనర్ వేణుగోపాల్ యాదవ్, ఉపసర్పంచులు భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, గ్రామకన్వీనర్ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

పథకాలతో పేదలకు ఆర్థిక లబ్ధి

- ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పుట్టపర్తి: కరోనా సమయంలో కూడా పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేశారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గంలోని స్టోర్ డీలర్లు, ఆనిమేటర్లు, ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇంటి వద్దకే రేషన్ అందిస్తున్న ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గతంలో డీలర్ల వద్దకు వెళ్లి పనులు మానేసి గంటల కొద్దీ నిరీక్షించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఆనిమేటర్లు చాలీచాలని రూ.3,000 వేతనంతో ఇబ్బందులు పడేవారని తెలిపారు. సీఎం జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.10 వేల వేతనం పెంచామన్నారు. డ్వాక్రా మహిళలకు రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. అక్కచెల్లెమ్మల బాగు కోసం ప్రతి పథకం మహిళల పేరిట అందిస్తున్నట్లు వెల్లడించారు. కరోనా సమయంలో పేద కూలీలు ఇబ్బంది పడకుండా ఆయా గ్రామాల్లో అడిగిన వారందరికీ ఉపాధి పనులు కల్పించామన్నారు. రైతులకు ఉపయోగపడే పనులు చేపట్టామన్నారు. పండ్ల మొక్కల పెంపకం పెద్ద ఎత్తున చేపట్టామన్నారు. నిత్యావసరాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాల్సిన బాధ్యత డీలర్లపై ఉందన్నారు. నవరత్నాలతో రాష్ట్రంలో పేదరిక నిర్మూలన సాధ్యమైందని పేర్కొన్నారు. ఇన్ని పనులు చేసిన ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని డీలర్లు, ఆనిమేటర్లు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఎన్‌పీకుంట: మండల పరిధిలోని వెలిచలమల, గొకనపల్లి, మరికొమ్మదిన్ని గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సెక్టార్ అధికారి లోకేశ్వరరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఉండాల్సిన సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యుత్, ఫ్యాన్, ఫర్నీచర్, నీటి వసతి, టాయిలెట్ తదితర సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచించారు.

మహిళ ఆత్మహత్యాయత్నం

ధర్మవరం అర్బన్: పట్టణంలోని చిన్నూరుకు చెందిన సరోజ శుక్రవారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. వన్‌టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సరోజ తన భర్త నాగరాజు మద్యం తాగుతుండటంతో గొడవపడింది. మనస్తాపానికి గురైన ఆమె ఉరేసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు.

యువతి అదృశ్యం

తలుపుల: మండలంలోని వేపమానిపేట పోస్టల్ శాఖ బీపీఎంగా పని చేస్తున్న ఆదోని చెందిన చంద్రలేఖ (20) బుధవారం రాత్రి నుంచి అదృశ్యమైనట్లు తల్లి రాములమ్మ తెలిపింది. శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మగ్బుల్ అహమ్మద్ తెలిపారు.

మంగివాండ్లపల్లిలో..

తలుపుల: మండలంలోని మంగివాండ్లపల్లికి చెందిన శ్వేత (20) గురువారం నుంచి కనపడటం లేదని తల్లి రాజమ్మ శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ మగ్బుల్‌బాషా తెలిపారు. వివరాలు.. శ్వేత పులివెందులలో డిగ్రీ చదువుతూ రోజు కాలేజికి వెళ్ళి వస్తుండేది. గురువారం సాయంత్రం తలుపులలో బస్సు దిగి ఇంటికి రాలేదని కుటుంబ సభ్యులు తెలిపారు. తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

వివేకానందుడికి నివాళి

కదిరి అర్బన్: స్థానిక ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి నిర్వహించారు. ప్రిన్సిపాల్ డా.స్మిత మాట్లాడుతూ.. వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని అందరూ ముందు కెళ్లాలని సూచించారు.

పుట్టపర్తి: బుక్కపట్నం ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి జరుపుకున్నారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు గోపి, కుమార్, సూరి, పీడీలు నాగరాజు, రమేశ్ తదితరులు వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కళాకారులకు సన్మానం

నల్లమాడ: దొన్నికోట గ్రామంలో సీనియర్ కళాకారులు ఆలంసాబ్, హార్మోనిస్ట్ కుళ్లాయప్పను తేనె తెలుగు కల్చరల్ చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు అంజనప్ప, డైరెక్టర్ పెద్దరికం సాయి శుక్రవారం సత్కరించారు. కళాకారులను సన్మానించడం ద్వారా నాటక రంగం వైపు యువతరాన్ని ప్రోత్సహించవచ్చన్నారు. 10 మంది కళాకారులకు ప్రశంసాపత్రాలు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు గోపాల్‌నాయుడు, నాగరాజు నాయుడు, కళాకారులు వెంకటస్వామి, యుగంధర్‌నాయుడు, శేఖర్, శ్రీనివాసులు, మసకవంకపల్లి క్రిష్టప్ప పాల్గొన్నారు.

ప్రశాంతంగా జీవించండి



ప్రజలతో సమావేశమైన ఎస్ఐ మల్లికార్జున రెడ్డి

ఓడీచెరువు: కొండరమర్ల పంచాయతీ నవాబుకోటలో శుక్రవారం పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు గొడవలకు దిగితే ఉపేక్షించేది లేదని ఎస్ఐ మల్లికార్జున రెడ్డి హెచ్చరించారు. పేకాట, కోడి పందేలు, నాటుసారా తదితర అవాంఛనీయ ఘటనలకు పాల్పడొద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ కిశోర్ రెడ్డి, హోంగార్డు గంగూలీ పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండలంలోని లింగారెడ్డిపల్లి, అనంతసాగరం గ్రామాల్లో ఎస్ఐ పి.శ్రీనివాసులు సిబ్బందితో కలిసి పర్యటించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా అందరూ సహకరించాలన్నారు.

వ్యక్తి అదృశ్యం

అమడగూరు: మండలంలోని బాదంవారిపల్లి తండాకు చెందిన భూక్య వెంకటరమణ నాయక్ (40) అదృశ్యంపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈనెల 7వ తేదీ నుంచి భూక్య వెంకటరమణ నాయక్ కనబడటం లేదని అతడి కుమారుడు లక్ష్మీనరసింహ నాయక్ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. చివరిసారిగా పూలకుంటపల్లికి చెందిన ప్రభాకర్, లోకోజుపల్లికి చెందిన ఆర్ఎంపీ డాక్టర్ బాబుతో పాటుగా తన తండ్రిని కర్ణాటక బిళ్లూరు మార్గంలో చూసినట్లు పోలీసులకు తెలిపాడు.

సంకల్ప యాత్ర విజయవంతం చేద్దాం

అమడగూరు: మండలంలో ఈనెల 21, 22 తేదీల్లో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి చేపట్టనున్న డాక్టర్ వైఎస్సార్ రైతు విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు కోరారు. శుక్రవారం మండలంలోని అన్ని పంచాయతీల్లో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలతో సమావేశాలను నిర్వహించారు. ఈ పాదయాత్రలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, కన్వీనర్ సూర్యనారాయణరెడ్డి, జెడ్పీటీసీ భర్త శివశంకర్‌రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ శేషురెడ్డి, మండల పార్టీ పరిశీలకుడు డాక్టర్ బొగ్గు సురేష్ పాల్గొన్నారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ఓడీచెరువు: మండల పరిధిలోని పెద్దగుట్లపల్లి క్రాస్ వద్ద శుక్రవారం కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. వివరాలు.. నల్లమాడ మండలానికి చెందిన టి.లక్ష్మీనారాయణ కుమారుడు టి.అంజనేయులు ద్విచక్ర వాహనంలో కర్ణాటక నుంచి మద్యం తరలిస్తుండగా పెద్దగుట్లపల్లి క్రాస్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి 3 బాక్సుల 288 టెట్రా పాకెట్లు, 7 ఓల్డ్ అడ్మిరల్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి, నిందితుడిని రిమాండ్‌కు పంపినట్లు పేర్కొన్నారు.

రామగిరి: మండలంలోని ఎగువపల్లి చెక్‌పోస్ట్‌వద్ద శుక్రవారం అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం పట్టుకున్నట్లు ఎస్ఐ జనార్దన్‌నాయుడు తెలిపారు. వాహన తనిఖీల్లో భాగంగా వెంకటాపురానికి చెందిన వడ్డేగోపాల్, వడ్డే తిప్పన్న స్కూటీలో 258 కర్ణాటక మద్యం బాళ్లు తీసుకెళ్తుండగా పట్టుకున్నారు.

సామాజిక సమతా సంకల్పం ర్యాలీ

ధర్మవరం అర్బన్: పట్టణంలోని ప్రధాన రహదారుల్లో శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి, కమిషనర్ బండి శేషన్న, వన్‌టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం, కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, గోరకాటి పురుషోత్తంరెడ్డి, కేతా లోకేష్ ఆధ్వర్యంలో సామాజిక సమతా సంకల్పం ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని పూలమాలలు వేసి నివాళులర్పించారు. 125 అడుగుల స్మారక విగ్రహాన్ని విజయవాడ స్వరాజ్ మైదానంలో ఈనెల 19న ఆవిష్కరిస్తున్నట్లు తెలిపారు. అసిస్టెంట్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి, టీపీఆర్‌ఓ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండలంలోని 11 గ్రామ సచివాలయాల్లో సామాజిక సమతా సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటాలను ఏర్పాటు చేసి పూలమాలలతో నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయిమనోహర్, సచివాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే మహిళా సాధికారత



వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ కళ్యాణి, సాయిలీల

పుట్టపర్తి: రాష్ట్రంలో అన్ని పథకాలు మహిళల పేరుతో అందిస్తున్నారు. మహిళా సాధికారత సీఎం జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి సాయిలీల అన్నారు. గురువారం విజయవాడలో వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకుడు విజయసాయిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర పొదుపు మహిళా సంఘాల సమావేశానికి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చంద్రబాబునాయుడు పసుపు కుంకుమ పేరుతో మోసం చేశారని ఆరోపించారు. మహిళలు జగనన్నకు రుణపడి ఉండాలని పిలుపునిచ్చారు. పుట్టపర్తి కేంద్రంగా సీఎం జగన్ సత్యసాయి జిల్లా చేయడం సంతోషంగా ఉందన్నారు. అంతకుముందు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉరకలేస్తున్న క్రీడోత్సాహం



ఓడీచెరువులో కబడ్డీ ఆడుతున్న మహిళలు



ఎన్‌పీకుంటలో బహుమతులు అందజేస్తున్న దృశ్యం


ఓడీచెరువు: మండల కేంద్రంలో శుక్రవారం మండల స్థాయి క్రీడా పోటీలు ఉత్సాహంగా సాగాయి. మహిళల కబడ్డీలో తంగేడుకుంట జట్టు, పురుషుల కబడ్డీలో అల్లాపల్లి జట్టు, వాలీబాల్‌లో ఇనగలూరు జట్టు నియోజకవర్గస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఎంపీడీఓ సిద్దారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పీడీలు గోపీనాథ్, రాంబాబు, బాబా, జనార్దన్, బేబి పాల్గొన్నారు.

ఎన్‌పీకుంట: క్రికెట్‌లో ఎన్.పీ.కుంట–1 సచివాలయం, కబడ్డీలో ధనియానిచెరువు సచివాలయం, బ్యాడ్మింటన్‌లో ఎన్.పీ.కుంట–2 సచివాలయం, వాలీబాల్‌లో ఎన్.పీ.కుంట–1 జట్లు నియోజకవర్గ స్థాయికి ఎంపికైనట్లు ఎంపీడీఓ ఆదినారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు పారిశ్రామికవేత్త ఎం.హరీష్‌రెడ్డి రూ.50,000 విలువ చేసే బహుమతులను ఎంపీపీ ఈటె రాము చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజినమ్మ, సీనియర్ అసిస్టెంట్ లోకనాథ్‌రెడ్డి, పీడీ సుహాసిని, వ్యాయామ ఉపాధ్యాయురాలు అశ్విని, కో–ఆప్షన్ సభ్యుడు సుబహాన్, కలాం, బయారెడ్డి, నారాయణ స్వామి పాల్గొన్నారు.


పుట్టపర్తి: బుక్కపట్నంలో మండల స్థాయి క్రికెట్, కబడ్డీ పోటీలను జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారి ఉదయ్ భాస్కర్ ప్రారంభించారు. యువత క్రీడల్లో సత్తా చాటాలని సూచించారు. ఎంపీడీఓ శ్రీనివాసులు, పీడీ నాగరాజు పాల్గొన్నారు.

నల్లచెరువు: స్థానిక తాటిచర్ల బ్రదర్స్ మైదానంలో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి క్రికెట్ పోటీలు ముగిశాయి. పంతుల చెరువు జట్టుపై తలమర్లవాండ్లపల్లి జట్టు 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. కార్యక్రమంలో ఎంపీపీ రమణారెడ్డి, కన్వీనర్ హైదర్‌వలి, సర్పంచ్ పంచరత్నమ్మ, వైస్ ఎంపీపీ నారాయణస్వామి, మార్కెట్‌యార్డ్ వైస్ చైర్మన్ నాగభూషణ, పంచాయితీ కార్యదర్శి రమణప్పనాయుడు, ఎంపీటీసీ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ ఆదిమూర్తి, మాజీ టెంపుల్ చైర్మన్ ఆనంద్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ డాక్టర్ శంకర్, సానే హరినాథ్‌రెడ్డి, పీఈటీ షఫీ పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం



గాండ్లపెంట మండలం కటారుపల్లిలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ బాబా ఫక్రుద్దీన్



తలుపుల మండలం వేపమానిపేటలో వైద్య పరీక్షలు చేస్తున్న దృశ్యం

తలుపుల: మండలంలోని వేపమానిపేటలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా వైద్య శిబిరం జరిగింది. 307 మంది వైద్య చికిత్సలు చేశామని వైద్యాధికారిణి అశ్రీత తెలిపారు. 12 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కిరణ్ మోహన్‌రావు, ఈఓపీఆర్డీ శకుంతల పాల్గొన్నారు.

బత్తలపల్లి: మండలంలోని మాల్యవంతం ప్రాథమిక పాఠశాలలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యుడు రామకృష్ణ వైద్య చికిత్సలు నిర్వహించి, మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సాయిమనోహర్, ఉప సర్పంచు మిడతల లక్ష్మీనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రతాప్‌రెడ్డి, అనంతరెడ్డి, సింగమనేని సూరీ, సింగమనేని వెంకటేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండల పరిధిలోని కటారుపల్లి సచివాలయంలో శుక్రవారం 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. 339 మందికి వైద్య పరీక్షలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బాబాఫక్రుద్దీన్, వైద్యాధికారి మహేశ్వరమారుతి, స్పెషలిస్ట్ డాక్టర్లు అర్షియాపర్వీన్ (డీజీఓ), డాక్టర్ గురులక్ష్మి, కంటి వైద్యనిపుణులు సేవలు అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రామానాయక్, ఎంపీపీ జగన్మోహన్, వైఎస్ ఎంపీపీ గంగోజమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉత్తన్న, క్రిష్టారెడ్డి, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, సర్పంచ్ నాగభూషణంరెడ్డి, స్కూల్ కమిటీ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

తాడిమర్రి: పెద్దకోట్ల సచివాలయంలో శుక్రవారం వైద్యాధికారిణి హరిత అధ్యక్షతన రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. శస్త్ర చికిత్సలు అవసరం ఉన్న 8 మంది రోగులను కార్పొరేట్ ఆసుపత్రులకు రెఫర్ చేశారు. ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ శ్రీరాములు, సచివాలయ మండల కన్వీనర్ మాధవరెడ్డి, కంటి వైద్యాధికారి సికిందర్, ఎంపీహెచ్ఈఓ నారాయణమ్మ పాల్గొన్నారు.